# కల్పన స్వర్గం

—సీతాకృష్ణ

"నువ్వ్యే వెయ్యి చెప్పు భావనా! నా మనసు క్రొత్త అనుభూతిని కోరుకుంటోంది. ఏదో కావాలని ఉవ్విళ్ళూరుతోంది" తనకెదురుగా తననే పరిశీలనగా చూస్తున్న భావన కనులలోకి చూస్తూ అన్నది కల్పన.

"ఇదో రకం పిచ్చి ఎవరన్నా వింటే నవ్వుతారు" తేలికగా తీసిపారేస్తూ అన్నది భావన.

"అందుకేగా నీతో చెప్పేది. పెద్ద బంగళా, కారు, కోరుకున్నంత ఆస్తి ఐశ్వర్యం, ఇవన్నీ నాకు తృప్తినివ్వటంలేదు."

---

పిచ్చిపార్వతీ నీమనసు నాకు తెలియనిదా! పద భోజనంచేసి సినిమాకు వెళదాము" అన్నాడు అవ్యాయంగా అలాగేబక్క పదిని మిషాల్లో వెళదాము అంటూ పనిలో నిమగ్నమైంది పార్వతి

★

"నీకు తృప్తినిచ్చేది ఏమిటి?"

"అదే తెలియటంలేదు. ఏదో క్రొత్త అనుభూతిని మనసు కోరుకుంటోంది."

"మీ ఆయన నీతో సరిగా ఉండడా?" సంశయంగా అడిగింది భావన.

"సరిగానే ఉంటారు. కాని, నాకు ఎందుకో అక్కడ ఆయనతో తృప్తి లభించటంలేదు. అది తీరని కోరికగా మిగిలిపోయింది. ఆ లోటు తీరదేమో!"

కల్పన మాటలలో కనిపిస్తున్న నిరాశను భావన గుర్తించింది. ఆమె మనసుకు నచ్చచెప్పే పద్ధతిలో, మాట్లాడదామనుకుంది.

"నీది పిచ్చి తప్ప మరేమీ కాదు కల్పనా!"

కల్పన మౌనంగా ఉంది. భావన ఏవో అంటూనే ఉంది. కల్పన ఆమె మాటలకు సమాధానం చెప్పటంలేదు.

కల్పన ఇప్పుడొక భ్రమలో పడింది. అసలా ఆలోచన ఆమెకు ఎప్పుడు వచ్చిందోగాని అది పెద్ద వృక్షంగా మార

యి వేళ్ళు తన్నుకుంది. సంతోషపెట్టే ర్త, నౌకర్లు బోల్డు డబ్బు పెద్దబంగళా గలు—ఇవేవీ ఆమె మనసును సంతోష పెట్టలేకపోయాయి.

అనుభూతులు మనుషుల అంతరంగాల కెపాసిటీ బట్టి అదే పరిమాణంలో ఉంటాయన్నది ఎవరూ కాదనలేని నిజం. ఆ అనుభూతి ఇలా ఉంటుంది అని విడమరచి చెప్పటం అరిచెప్పినవారు వారి వారి కెపాసిటీని బట్టి ఆ మోతాదులోనే అంచనా వేసుకోవటం కూడా రివాజే.

అనుభూతి అనుభవించేదే కానీ వింటూ లేదా వేసుకునేది కాదు.

ఎంత కోరుకున్నా దొరకకుండా ఉన్న అనుభూతి పరాకాష్ఠ ప్రస్తుతం అనుభవిస్తున్న అనుభూతికంటే ఎంతో ఉన్నతంలోనూ ఉండవచ్చు. దానికన్నా తక్కువలోనూ ఉండవచ్చు.

ఆ రెండిటి తేడా అనుభవానికి వచ్చినప్పుడు మాత్రమే అవగతం అవుతుంది.

కల్పన కూడా ఇప్పుడా పరిస్థితిలోనే ఉంది; ఆమెది మానసిక రుగ్మతగా భావించి కొట్టేయబోయింది భావన.

కల్పనకు భావనకు అక్కడే తేడా వస్తోంది.

"భావనా! నాది పిచ్చి అను, భ్రమ అను లేదా వ్యభిచారి మనస్తత్వం అను. ఏదైనా అను. కాని నాకు ఆ అనుభూతి కావాలి– ఆ అనుభూతి ఎలా ఉంటుందో తెలుసుకోవాలని మహా ఇదిగా ఉంది."

"ఏం, మీ ఆయనది తొలి అనుభవం కాదా?"

"ఏమో నాకు తెలియదు. మా పెళ్ళి నాటికి ఆయనకు ముప్పైఏళ్ళు. డబ్బు హోదాగల వ్యక్తి. నీతినియమాల గురించి చాలా ధనిక కుటుంబాలలో ఉన్న నిర్లక్ష్య భావమే వీరిదీను. మా ఫస్టునైట్ కాజువల్‌గా గడిచిపోయిందేగాని ఏ మాత్రం తీయని అనుభూతిని మిగల్చలేక పోయింది."

"కాజువల్‌గా. అని ఎలా అనుకున్నావు?"

"అదే తొలి అనుభూతికి ఉద్రిక్తుడైన మనిషి ప్రవర్తన ఎలా ఉంటుందో కొంచెమైనా తెలియని వారెవరుంటారు."

"అది ఆయనలో లేదా? కనిపించ లేదా?"

"రెండూను, ....అలవాటయిన పని లాగానే ఉందిగాని, అదే మొదటిసారిలా కనిపించలేదు."

"నీ దృష్టిభేదం కావచ్చు."

"కాదు. సంపాదనాదృష్టితో మెకానికల్ లైఫ్‌కు అలవాటుపడ్డ ఆ మనిషికి శృంగార పరమయిన అనుభూతులు, వాటిలోని అభిరుచులు అంతగా పట్టవు."

"జీవితాలను అధ్యయనం చేసినట్లు చెబుతున్నావు?"

"అవును. అనుభవం పెద్ద పాఠాలు నేర్పే గురువు. ఆతనితోటి నాకు మెకానికల్‌గా జరిగిపోయింది తప్ప థ్రిల్‌గా ఉండటంలేదు."

"నీకో విషయం చెప్పనా?"

"ఊఁ"

"అదే మొదటి అనుభవం ఉన్న మగవాడు ఏ స్త్రీనీ ఎక్కువగా రంజింప

చేయలేదు. ఎందుకంటే ఉద్రేకం, ఆవేశం తప్ప మరేమీ ఉండదు. సాధారణంగా మొదటి రాత్రి ఏ జంటకయినా అలాగే ఉంటుంది,"

"ఎందుకని"

"ఊహలకు వాస్తవాలకు ఎంతో తేడా ఉంటుంది గనుక"

"అంటే"

అంతవరకూ ఊహించిన విషయానికి ప్రాక్టికల్‌గా వచ్చేటప్పటికి మొదటి రోజు ఊహించినంతగా అనుభూతి ఉండదు. అంతేకాక క్రొత్త అనుభూతులను పంచుకోవటానికి సిద్ధపడే ఆ ఆనందంలో అతను చాలా తొందరగా అలసిపోతాడు. అందరు మగాళ్ళు అలా కాకపోయినా ఎక్కువ మంది అంతే.

నీ డాక్టరు బుద్ధి పోనిచ్చుకున్నావు కాదు: ఏమయినా నువ్వు నాకీ సాయం చేయక తప్పదు.

భావన మాట్లాడ లేదు, ఎందుకింత పిచ్చి భ్రమలో పడిందో ఆమెకు అర్థం కాలేదు.

"ఏం మాట్లాడవు"

"తప్పదంటావా"

నన్నర్థం చేసుకో భావనా ఎందుకో నాకీ కోరిక కలిగింది. అది నన్ను రేయింబవళ్ళు పిచ్చిదాన్ని చేస్తోంది. ఏ పని చేస్తున్నా ఏం చదువుతున్నా అదే ఆలోచన. సరదాగా ఉండటం రఘును కూడా సుఖ పెట్టలేక పోతున్నాను. ఏమిటీ నీలో చాలా మార్పు కనిపిస్తోంది అంటూ అంత యాంత్రికంగా ఉండే రఘు కూడా గమనించాడంటే నేను ఎంతగా ఇదౌతున్నానో తెలుస్తుంది.

నువ్వు కూడా మెకానికల్‌గా ఉంటున్నావన్నమాట,

నవ్వింది కల్పన

నిజమేకాని ఇలాంటి ఆలోచన రావడం తప్పో ఒప్పో నాకు తెలియదు. నా మనసును పట్టి పీడిస్తున్న సమస్యను నువ్వు కడుపులో పెట్టుకొని పరిష్కరిస్తావని వచ్చాను ఆ తర్వాత నీ ఇష్టం అని బ్యాగ్ పుచ్చుకొని వెళ్ళిపోయింది.

భావన పిలుస్తున్నా వినిపించుకోలేదు

భావన గాఢంగా నిట్టూర్చింది

అదే మొదటి అనుభవం అవబోతున్న కుర్రవాడిని వెతకటం కష్టంకాదు. వాడు అంతటితో ఆగాలి కదా: గుట్టురట్టు కాకుండా పదిమందిలో చెప్పకుండా ఉండాలి కదా?

భావన ఆలోచనలో పడింది.

o o o

"అమ్మా: ఎవరో వచ్చారు" పత్రిక తిరగేస్తున్న కల్పన పనిమనిషి మాటలకు తలతిప్పిచూసింది.

"ఎవరట?"

"భావనగారు పంపించారుట"

"పేరడిగావా?"

"కృష్ణ చైతన్యట"

కల్పన మనసులో వడ్డెర చండీదాసు "హిమజ్వాల"లోని కృష్ణచైతన్య స్ఫురణకు వచ్చాడు.

"సరే కూర్చోమను వస్తున్నాను" పనిమనిషి వెళ్ళింది.

కల్పనలో క్రొత్త ఉత్సాహం పుట్టుకుంది. అతను ఎలా ఉన్నాడో?

ఎర్రగా ఉన్నాడా? నల్లగా ఉన్నాడా?

హిమజ్వాలలో హీరోలా ఉన్నాడా?

ఆమె మనసులో ఉత్సుకత ఎక్కువ కాసాగింది.

చీరకుచ్చెళ్ళు సరిచేసుకొని మేడ మీంచి క్రిందకు దిగింది.

ఒక్కొక్క మెట్టు దిగుతుంటే ఆత్రం ఎక్కువ కాసాగింది. ఉరకలు పెట్టే మనసును బిగపెట్టుకొని చివరిమెట్టుదాపుకు వచ్చింది.

హాల్లో కూర్చుని పేపరు తిరిగేస్తున్న వ్యక్తిని చూడగానే ఆమె మనసు ఆనందంతో పరవశించిపోయింది.

వైట్ డ్రెస్‌లో టక్ చేసి తెల్లగా ఉన్నాడు. గుండ్రటి ముఖం. ఎత్తుగా యాక్టర్ వంటులా ఉన్నబుగ్గలు ముఖంలో కనిపిస్తున్న స్వచ్ఛదనం. అతని వయసు లేతతనాన్ని తెలియచేస్తోంది.

కన్నార్పకుండా అతన్నే చూసింది కొన్ని క్షణాలు.

అతను తలఎత్తి కల్పనను చూశాడు

"నమస్కారం. కల్పనగారంటే మీరే ననుకుంటాను" గంభీరంగా అన్నాడు.

తనపేరు అతని నోటి నుండి ఎంతో తియ్యగా వినిపించినట్లనిపించింది కల్పనకు.

"నమస్కారం" ప్రతినమస్కారం చేస్తూ అన్నది "అనుకుంటున్నారా! అంటున్నారా?"

అతను నవ్వాడు. వేసుకున్న వైట్ డ్రెస్ కాంతి దంతాలపైన ముఖం పైన ప్రకాశించింది.

"మీ పేరు" చిలిపిగా అతని కనులలోకి చూస్తూ అన్నది.

"కృష్ణచైతన్య అంటారు"

"ఎప్పటి నుండి?"

"పుట్టినప్పటినుండి?"

"నిజమా?"

"ఊ"

"నేనలా అనుకోలే కనులుదు" చక్రాల్లా త్రిప్పుతూ అన్నది.

అది అతను గమనించాడు.

"ఏమనుకున్నారు?" నవ్వుతూ అన్నాడు

"హిమజ్వాల నవల చదివినప్పటి నుండి వేమో అనుకున్నాను"

అతను నవ్వి ఊరుకున్నాడు.

"కూర్చోండి" తనూ కూర్చుంటు అన్నది కల్పన.

అతను కూర్చున్నాడు.

తననుకున్న హీరోలా అదే పేరుతో ఉన్న అతని ముఖంలో అందాలను వెతుకుతోంది ఆమె. ఆమె కనులు కనులుగా లేవు.

"పెళ్ళయిందా?"

"ఐతే మీరిచ్చే ఉద్యోగానికి అర్హం తరమా?"

"ఐతే"

"కాలేదు"

"భావనగారు ఏం చెప్పారు"

"మీ దగ్గరకు వచ్చి కలవమన్నారు"

"రైట్ మీ ఎడ్రసిచ్చి వెళ్ళండి"

అతను పెన్ తీసి కాయితంమీద వ్రాశాడు. ఆమె చేతికి అందించాడు. కల్పన కావాలని అతని వేళ్ళుతాకింది. అతనిలో ఫీలింగ్ ఏదీ బయట పడలేదు కాయితం క్రిందకు జారింది.

"అరెరే" అంటూ ఆమె వంగబోయింది. అతనూ వంగాడు. ఆమె చెయ్యి అతని చెయ్యిమీద పడింది. అతను తలఎత్తి ఆమె కనులలోకి చూశాడు. కల్పన అలానే చూసింది.

పైటజారింది. అతని చూపు అక్కడ నిలిచింది. ఆమె చెయ్యితీసింది. అతను లేచాడు.

"సరే! వస్తాను" అని అతను వెళ్ళిపోయాడు.

వెడుతున్న చైతన్యను అలానే చూస్తోంది కల్పన.

అతని స్పర్శఏదో క్రొత్త అనుభూతిని కలిగించినటులయింది. నిజానికి పురుషస్పర్శ తను ఎరగందికాదు. కాని, మనసుపడ్డ మగవాడు అవటంతో ఆమెకు ఆస్పర్శ ఆదోలా తోచింది. అతనిచూపు తన గుండెను గిలిగింత పరచినటులయింది.

బెడ్ రూమ్ లో ఒంటరిగా పడుకుంది. పైన తిరుగుతున్న ఫ్యానులాగా ఆమెలో క్రొత్తరకాల ఊహలు తిరుగుతున్నాయి. అప్రయత్నంగా కనులు మూతపడ్డాయి.

చైతన్య చేతులు కల్పన నగ్నని నడుము మీదుగా లయబద్ధంగా కదులుతున్నాయి.

ఆమెలోని ఎత్తుపల్లాలను అతను తడుముతుంటే చెప్పలేని హాయికలిగింది.

ఆనందం సముద్రపు పొంగులా ఎదపై ఎగదన్ను కొస్తోంది; తన రెండు చేతులతోను అతని ముఖాన్ని పట్టుకొని అందిన చోటల్లా ముద్దులు కురిపిస్తోంది;

అతను ఉక్కిరి బిక్కిరౌతున్నాడు తన తొలి అనుభవం అతనికి ఏదోలా ఉంది.

తీయని అనుభూతిలో కల్పన మనసు తనువు పరవశించి పోతున్నాయి.

పొందు లో ఇంత ఆనందంవుంటుందని తను ఇంతకాలం తెలుసుకో లేకపోయింది.

"డియర్ కృష్ణా" పిలుపుతో మైకం తాలూకు పరవశత్వాన్ని రంగరించింది.

ఆమె చేతులు అతని శరీరాన్ని నిమురుతున్నాయి. అతని గుండెమీద, పొట్టమీద నడుముమీద చేతుల కదలికలు సుతిమెత్తగా ఉన్నాయి. అతను మరింత దగ్గరగా అదుముకున్నాడు,

ఆమె చేతులు మరింత క్రిందకు దిగాయి.

"కృష్ణా! మగాడివంటేనువ్వేసుమా" అంటోంది కల్పన.

అతను అవేమీ పట్టించుకోవటం లేదు.

ఆమె శరీరం తాలూకు సర్వస్వాన్ని తనివితీరా ముద్దులతో ముంచెత్తు

తున్నాడు.

ఆమెకు అప్రయత్నంగా "చలం" [illegible]లోని అన్ని సంఘటనలు గుర్తుకొస్తాయి.

శరీరాన్ని ఎక్కడ తాకితే ఒళ్ళు పులకరిస్తుందో ఆ ఒడుపు లన్నీ అతనికి అలవాటులా ఉన్నాయి.

మొదటిసారి అనుభవం పొందుతున్న మగాడు తన కౌగిలిలో పరవశించిపోతుంటే, ఆ పరవశత్వం చూసిమైమరచిపోతూ తనూ ఆ అనుభూతిని పంచుకుంటోంది కల్పన.

భర్త రఘువీర్ దగ్గర ఇంతటి ఆవేశం, అనుభూతి తనకు కలగలేదు.

ఎంతో అనుభవం ఉన్న వాడిలా తనతో సమానంగా ప్రవర్తిస్తున్న చైతన్యను మరింత దగ్గరకు అదుముకుంది.

ఏదో తీయనిబాధ.

బాధలో మధురమయిన హాయి.

"కృష్ణా, కృష్ణా" అని పరవశంతో సన్నగా మూలగటం

వివిధ భంగిమలలో ప్రతికలలో తను చూసిన బొమ్మల్లో మాదిరిగా చైతన్య అలుపు సొలుపూ లేకుండా ప్రవర్తించటం ఆమెకు ఎనలేని ఆనందం కలిగించింది.

అచ్ఛాదన లేని తనశరీరం ఏకొంచెం కూడా అతనిస్పర్శ నుండి తప్పించుకొని బయటపడలేక పోయింది.

సమయం తెలియటంలేదు.

తీపిబాధ!!

ఆయినా ఇంకా, ఇంకా కావాలనే తపన!!

"ఇంకొంచెం! అబ్బ! మెల్లగా ఆగాడు! అలా చంపెయ్యకు-" ఆమె నోటినుండి ఒకక్రమం లేకుండా వెలువడుతున్న పదాలు ఆమెకు ఇదే మొదటి అనుభవం అనిపిస్తోంది.

"మొదటి అనుభవం ఉన్న కుర్రవాడు ఏముంది? ఉడుకు ఉద్రేకం ఆవేశం తప్ప మరేమీ ఉండదు అన్నావుగా భావనా! చూడు నీ అభిప్రాయం ఎంత తప్పయిందో" అని చెప్పాలని దృఢంగా నిశ్చయించుకుంది.

క్రిందా! మీదుగా ఉంది పరిస్థితి.

ఎన్ని వెరైటీలో అన్ని అనుభూతులు!

ఎన్ని అనుభూతులో అన్ని మధుర భావనలు!!

ఆమె ఆనందంలో మునిగి తేలింది.

సరుకుమార్చి మరోచోట అమ్మినట్లుగానే తనతో వ్యవహరించే రఘువీర్ కి కృష్ణ చైతన్యకు ఎంత తేడా!

సమయం తెలీకుండా ఆస్వర్గంలో తీపిబాధ, హాయి, అనుభవిస్తూ పరవశిస్తుండగా కల్పనా ప్రపంచం నుంచి కల్పనను వాస్తవానికి తెస్తున్నట్లుగా ఫోను మ్రోగింది.

కల్పన తను కనులు తెరచి విచిత్రంగా నవ్వుకుంటూ ఫోను ఎత్తింది.

"హలో! కల్పనను మాటాడుతున్నాను. ఎవరు?"

"నేను కల్పనా!"

"భావనా! ఏమిటి!"

"[illegible] రాదు వచ్చాడా?

"ఊ"

"ఎలా ఉన్నాడు?"

"ఎలా ఉండాలో అలా ఉన్నాడు. రఘువీర్‌కి విడాకులు ఇచ్చి ఇతన్నే ఉంచేసుకోవాలన్నంత పిచ్చి కలిగించాడు"

"కొంపదీసి అంతపని చేయకు"

"ఊరికినే అన్నాను. బాగున్నాడు. నచ్చాడు. మరి ఎప్పుడు?"

"తొందరపడకు, మా శ్రీవారు ఒక వారం కాంప్ వెడుతున్నారు."

"ఎప్పుడు?"

"రేపు"

"ఊ?"

"అందుకని ఎల్లుండి ఏరేంజి చేస్తాను మాయింట్లోనే"

"[illegible] కాని ఎల్లుండి దాకానా? రేపు కుదరదా?"

"అంత తొందర కూడదోయ్. నిరీక్షించు."

"ఊ"

"అంతవరకు ఊహల్లో కాపురం చెయ్యి."

"ఇప్పుడు అదే చేస్తున్నాను. ఊహ ఇంత తియ్యగా ఉంటుందని ఎప్పుడూ తెలియలేదు."

"నిజమా?"

"నిజం."

"సరే ఉంటాను. విష్ యూ బెస్టాఫ్ లక్. అఁ– మరిచాను. పగలా? రాత్రా? ఎప్పుడు ఎరేంజి చెయ్యమంటావు?"

"నీయిష్టం" కొంచెం సిగ్గుపడినట్లు మాట్లాడింది కల్పన.

"పగలు ధర్మశాస్త్రం ఒప్పుకోదోయ్"

"వాత్స్యాయనుడు ఒప్పుకున్నాడు."

"ఐతే శాస్త్రాలన్నీ బట్టీపట్టేసి ప్రయోగాలు చేస్తావా ఏమిటి? అతను మరి పనికిరాడు"

నవ్వింది కల్పన.

"అదే చేస్తాను. అతను నాకిచ్చిన అనుభూతి మరి ఎవ్వరికీ ఇవ్వకుండా ఉండటం నాకు కావాలి."

"అంత స్వార్థమా?"

"సరే. విశ్వనాథవారు "భగవంతుని మీద పగ"లో జయద్రధుడనేవాడి చేత అనిపిస్తారు."

"ఏమని?"

"జగన్మనోహర సుందరిని అనుభవించి ఆ అనుభూతిని తలచుకుంటూ కత్తితో పొడుచుకు చస్తాను అని అంటాడతను."

"బహుశా అది చదివాకే నీలో ఇలా అనిపించిందా?"

"అవును. నా అనుభూతి తాలూకు భావాలకు విశ్వనాథవారు దగ్గరగా ఉన్నారు."

"ఆయన దగ్గరగా ఉండటం ఏమిటి?"

భావన నవ్వింది.

"అదే రచయితల గొప్పదనం. పాఠకుల అనుభూతులను ప్రతిఫలింప చేయాలి."

"సరే. ఉంటాను."

అవతల ఫోను పెట్టిన చప్పుడు.

కల్పన తిరిగి కల్పన అయింది.

## 3

ఆరోజు రానే వచ్చింది

వేయి మధురోహలతో కల్పన భావన ఇంటికి బయలుదేరింది.

"హాయ్. రెండుకు రమ్మంటే ఒకటిన్నరకే వచ్చావా?" ఎదురొస్తూ అన్నది భావన.

నవ్వింది కల్పన. చుట్టు కలయ చూసింది.

"మూర్తి ఇంకా రాలేదు. అతన్ని రమ్మన్నది రెండు గంటలకు సుమా"

కల్పన కూర్చుంది

"రూమదీ డెకరేట్ చేశావా?"

"ఊఁ అప్పుడే శోభనం గదే. లేకపోతే చంపెయ్యవూ. కరెంట్ పోతుందేమోనని జనరేటర్ తెప్పించాను."

"ఏ సీ. రూమ్‌లోనేనా"

"ఊ చూస్తావా?"

"వద్దులే."

ఒక అరగంటలో కాలింగ్ బెల్ మోగటం గడియారం ముల్లు రెండును సూచించటం జరిగింది.

కల్పన గుండెలో ఏదో దడదడ. పంక్చువాలిటీ మెయిన్‌టైన్ చేసే ఖచ్చితమయిన మనిషనుకుంది.

"కల్పనా ఇంక నువ్వు గృహప్రవేశం చెయ్యి" అన్నది భావన.

"వచ్చింది అతనే అని ఎలా తెలుసు?

"అదుగో. ఆపైన పెట్టిన స్క్రీన్ చూడు" అంది.

కల్పన తలఎత్తి చూసింది. వైట్ డ్రెస్‌లో తళ్ళోన రో.

"ఊ. వెళ్ళు. స్వర్గం నీ ముందు ఇప్పుడు."

కల్పన గదిలోకి వెళ్ళింది.

మరో పది నిమిషాల్లో చైతన్య తలుపు తీసుకొని లోనికి వచ్చాడు. పూలు చల్లిన మంచంమీద కల్పన సుమకన్యలా పడుకుంది.

"సారీ" అంటూ అతను వెనుదిరగబోయాడు తలుపులు లాగబడ్డాయి.

"రండి" మంచంమీద లేచి కూర్చుని అన్నది.

ఐనా అతను కదలలేదు.

తనవైపుకు రాకుండా అలానే నుంచున్న చైతన్యను చూసి రమ్మని సైగ చేసింది.

చైతన్య మెల్లగా ఆమె వద్దకు వచ్చాడు

అతనిని పరవశించే మనసుతో గట్టిగా అదుముకుంది. అతనూ ఆమె వంటిపై చక్కిలిగింతలు పెట్టి ఆమెను ముద్దులతో ముంచెత్తాడు.

ఐదు నిముషాలు గడిచింది.

ఆమెలో కోరికతాలూకు తొందర బుళలు కొడుతుంది.

ఫార్వర్డ్ స్టెప్ లేసి అతన్ని స్పందించుకుంటూ మంచం మీదకు జారింది — అనుభవ సూన్యుడని సర్దుకుంటూ

మెత్తని తన వక్షోజాల మీద అతని చేతులు నాట్యమాడసాగాయి. ఫరవాలేదు దారిని బడ్డాడనుకొంది.

కాని ఉద్రేకపరిచే సంఘటనలు జరుగుతున్నా అతనిలో టెన్షన్ లేదు.

# "అయోమయం ది గ్రేట్!"

....రేవూరి రాజేష్

అదొక సాధారణ పెంకుటిల్లు.

ఆ యింటి ముందు- "ప్రైవేట్ డిటెక్టివ్ ఏజన్సీ" అనే రంగు వెలిసిన పాత బోర్డొకటి వ్రేలాడుతుంది. పక్కనే గోడమీద మేకులతో దిగ్గొట్టిన "ప్రైవేట్ డిటెక్టివ్ అయోమయం" అనే నేమ్ ప్లేట్ బిగించబడి యుంది.

లోపల గదిలో బల్లముందు తీరికగా కూర్చున్న అయోమయం "13 గంటలు కొట్టిన గడియారం" అనే తెలుగు డిటెక్టివ్ నవల దీక్షగా చదువుతున్నాడు.

అంతలో-

"బాస్!" అనే గావుకేక, నరాలు చిట్లిపోయేలా, చెవులు తూట్లుపడేలా వినిపించేసరికి వులిక్కిపడి చూసాడు. అయోమయం. భయంతో పెద్దవయిన కనుగుడ్లతో తన అసిస్టెంటు ఐరావతం వంక.

"యిన్నాళ్ళూ! మనకి కేసులు ఎందుకు రావటంలేదో పరిశోధించి నేను కారణం కనిపెట్టేసాను బాస్!" విజయగర్వంతో విలాసంగా కాలరెగరేసాడు. అసిస్టెంటు ఐరావతం.

"ఏమిటి! అంటూ ఆతృత, ఆదుర్దా, కలగలిపిన స్వరంలో బల్లముందుకు

---

రెడీనెస్ కనబడలేదు. అతని పరిస్థితి ఆమె ఉత్సాహంపై నీళ్ళు చల్లింది.

ఎంతగానో ఉద్రేక పరిచింది, ఎన్నో ప్రయత్నాలు చేసింది, అన్నివ్యర్థమయ్యాయి తన ఊహల స్వర్గం తన కలల మేడకుప్ప కూలి పోయాయి. అతను మాత్రం అలానే ఉన్నాడు తలవంచుకొని

అతన్ని దూరంగా తోసేసింది.

"యూ- యూ- గెట్ ఔట్" అంటూ బిగ్గరగా అరిచింది.

దిండులో ముఖం దాచుకుని కుమిలి కుమిలి ఏడ్చింది.

చైతన్య మూగవాడిలా తలుపు తెరుచుకు వెళ్ళిపోయాడు

"అతనునాకిచ్చిన అనుభూతి మరెవ్వరికి ఇవ్వకుండా ఉండటం నాకు కావాలి" భావనతో తను మాటాడిన మాటలు ఆమెను వెక్కిరించాయి.

పిచ్చిదానిలా నవ్వింది.

భావన కావాలనే ఈ పని చేయించిందని కల్పనకు ఊహామాత్రంగానైనా తట్టే అవకాశం లేదు. ★